




# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY


PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 19-05-2024 సంపుటి : 06 సంచిక : 245 పేజీలు : 8 వెల : రూ 3-00

## 'మీ ప్రేమాభిమానాలకు కృతజ్ఞుడిని' .. ముంబై పర్యటనపై ప్రధాని మోడీ ట్వీట్



న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గత కొన్ని రోజులుగా మహారాష్ట్రలో పర్యటిస్తున్నారు. శుక్రవారం ఆయన ముంబైలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ పార్క్ లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు బీజేపీ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో మోడీ తన ఆనందాన్ని ట్విట్టర్ లో పంచుకున్నారు. ఈ సభకు సంబంధించిన ఒక వీడియోను ట్విట్టర్ లో షేర్ చేసిన మోడీ.. మెమరబుల్ ముంబై.. మీ ప్రేమాభిమానాలకు ఎప్పుడూ రుణపడి ఉంటాను. ధన్యవాదాలు' అని రాసుకొచ్చారు. కాగా ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్, శరద్ పవార్, ఉద్ధవ్ థాక్రేలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ శివతీర్థ భూమిలో ఒకప్పుడు బాలా సాహెబ్ థాక్రే, వీర్ సావర్కర్‌ల గర్జన ఇక్కడ ప్రతిధ్వనించిందని, అయితే నేడు దేశద్రోహమైన ఇండీ అఘాదీని చూసి వారి ఆత్మలు ఎంత బాధపడుతున్నాయన్నారు. ఈ నకిలీ శివసేన వాళ్లు.. బాలా సాహెబ్‌కి, శివసైనికుల త్యాగాలకు ద్రోహం చేశారని, అధికారం కోసం రామ మందిరాన్ని దుర్వినియోగం చేసే వారితో కలిసి వెళ్లారని ప్రధాని మోదీ ఉద్ధవ్ థాకరేపై మండి పడ్డారు.' ముంబై నగరం కలలు కనడమే కాదు. వాటిని సాకారం చేసుకుంటుంది కూడా. ఈ కలల నగరంలో నేను 2047 కలను తీసుకొచ్చానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశానికి ఒక కల, సంకల్పం ఉందని, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని తయారు చేసేందుకు మనమందరం కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. 'నేను దేశవ్యాప్తంగా పర్యటించాను. ఈ ఎన్నికల ఫలితాలు గతంలోని అన్ని రికార్డులను బద్దలు కొట్టగలవని నేను మీకు హామీ ఇస్తున్నాను. జూన్ 4న భారతదేశం పెద్ద శక్తిగా అవతరిస్తుంది' అని మోడీ పునరుద్ఘాటించారు.

## లండన్ చేరుకున్న సీఎం జగన్ దంపతులు

### 31న తిరిగి ఏపికి రానున్నట్లు సమాచారం

అమరావతి,మే18 విదేశీ పర్యటనలో భాగంగా ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శనివారం లండన్‌కు చేరుకున్నారు. శుక్రవారం రాత్రి ప్రత్యేక విమానంలో విజయవాడ నుంచి బయలు దేరిన జగన్ దంపతులు ఉదయం లండన్‌లోని లూటన్ ఎయిర్‌పోర్టులో దిగారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులు జగన్‌కు స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టు వద్ద జగన్ అభిమానులు ఆయన కరచాలనం చేసి సెల్ఫీలు దిగారు. ఏపీలో ఎన్నికలు జరిగిన తరువాత వైఎస్ జగన్ సీబీఐ కోర్టు అనుమతితో విదేశాల్లో పర్యటిస్తున్నారు. ఈనెల 31 వ తేదీ వరకు ఆయన లండన్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ దేశాల్లో పర్యటించనున్నారు. విజయవాడలో జగన్‌కు మంత్రులు జోగి రమేష్, కొట్టు సత్యనారాయణ, ఎంపీ నందిగం సురేష్, ప్రభుత్వ విప్‌లు



చెవిరెడ్డి భాస్కరరెడ్డి, సామినేని ఉదయభాను, ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, మొండితోక అరుణ్ కుమార్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డిలు సెండాఫ్ ఇచ్చారు.

## కేబినేట్ భేటీకి ఇసి అనుమతి నిరాకరణ



హైదరాబాద్,మే18: తెలంగాణ కేబినెట్ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం బ్రేక్ వేసింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం సాయంత్రం కేబినెట్ భేటీ కానుందని రెండు రోజుల క్రితం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏపీ, తెలంగాణ మధ్య విభజన

### ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రభావం ఉంటుందని వెల్లడి

వివాదాలు, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై చర్చించేందుకు మంత్రి మండలి సమావేశం కావాలని నిర్ణయించింది. అయితే, ఓ వైపు లోక్ సభ ఎన్నికల కోడ్, మరోవైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ సాగుతోన్న నేపథ్యంలో ఈసీ కేబినెట్ భేటీకి అనుమతి నిరాకరించింది. ఎమ్మెల్సీ ఎన్నికను ప్రభావితం చేసే అవకాశం ఉందంటూ ఎన్నికల సంఘం పేర్కొంది. ఈ నెల 27న ఖమ్మం - వరంగల్ - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించిన పోలింగ్ జరగనుంది. అటు, లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు జూన్ 4న జరగనుంది. అనంతరం ఓట్ల లెక్కింపు ముగియనుంది. ఈ క్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికను దృష్టిలో పెట్టుకుని కేబినేట్ భేటీకి అనుమతి నిరాకరించింది.

## అకాల వర్షాలతో చల్లబడ్డ వాతావరణం

### సూర్యతాపం నుంచి ప్రజలకు ఉపశమనం



హైదరాబాద్/విజయవాడ,మే18 : తెలుగు రాష్ట్రాల్లో సూర్యతాపం తగ్గింది. అడపాదడపా అకాల వర్షాలతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. వారం రోజుల వరకు ఉక్కపోతతో చంపేసిన వాతావరణం ఇప్పుడు కాస్త శాంతించింది. మూడు రోజుల నుంచి సాయంత్రం వేళలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉక్కపోత ఉన్నప్పటికీ గతంలో ఉన్న వేడి మాత్రం లేదు. ఐఎండీ సూచినల ప్రకారం మరో నాలుగు రోజుల పాటు ఇదే వాతావరణం ఉంటుంది. ిూాయలసీమకు ఆనుకొని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం ఏర్పడింది. దీని కారణంగా ఛత్తీస్‌గడ్ నుంచి ద్రోణి విస్తరించి ఉంది. దీని కారణంగా వర్షాలు పడే ఛాన్స్ ఉంది. నాలుగు రోజుల పాటు వర్షాలు పడొచ్చిన వాతావరణ శాఖ తెలిపింది. వర్షాలు కురిసే అవకాశం ఉన్న ప్రాంతాలు: తూర్పుగోదావరి, పార్వతీపురం, పశ్చమగోదావరి, కోనసీమ, బాపట్ల, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, తిరుపతి, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లా, అనంతపురం, నంద్యాల కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వర్షాలు పడతాయి. ఉరుములు మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు పడతాయి. గురు శుక్రవారం కూడా బాపట్ల, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, సత్యసాయి, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో 131 సెంటీమిటర్ల నుంచి 43 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదు అయింది. యరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ చెబుతోంది. మధ్యప్రదేశ్‌కు ఆనుకొని ఉన్న సైక్లోనిక్ సర్క్యులేషన్, చత్తీస్‌గఢ్, తమిళాడు మధ్య ఉన్న మరో ఆవర్తనం కారణంగా తెలంగాణలో వాతావరణం చల్లబడింది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు మరికొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఎల్లో అలర్ట్ జారీ చేసిన జిల్లాలు:- గద్వాల్ జిల్లా, ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట, జనగామ, భువ నగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి శుక్రవారం వర్షాలు కురిసిన ప్రాంతాలు:- నాగర్ కర్నూలు, జయశంకర్, సిద్దిపేట, ఆసిఫాబాద్, గద్వాల్, కరీంనగర్, భూపాలపల్లి, హనుమకొండలో జోరు వానలు కురిశాయి. రాష్ట్రవ్యాప్తంగా 1.71 సెంటీమిటర్ల వర్షపాతం పడి నట్టు వాతావరణశాఖవెల్లడించింది. రెండు రోజులుగావర్షాలుకురు స్తుండటంతో తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఆదిలాబాద్ జిల్లాలోగరిష్ట ఉష్ణోగ్రత 37.8 డిగ్రీలు నమోదు అవ్వగా... కనిష్ట ఉష్ణగ్రత మెదక్‌లో 21.3 డిగ్రీలు రిజిస్టర్ అయింది. ఇదే వాతావరణం మరో రెండు మూడు రోజులు ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

## ప్రధాని మోదీ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు: మల్లిఖార్జున్ ఖర్గే



న్యూఢిల్లీ: కాంగ్రెస్, ఎస్పీ పార్టీలు అధికారంలోకి వస్తే, రామమందిరంపైకి బుల్డోజర్లు తోలుతారని ప్రధాని మోదీ శుక్రవారం వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆ వ్యాఖ్యలను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే తప్పుపట్టారు. ఇప్పటి వరకు తాము బుల్డోజర్లు వాడలేదని, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న వారిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని, ప్రధానమంత్రియే ప్రజల్ని రెచ్చగొడుతున్నారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, రాజ్యాంగం ప్రకారం అన్నింటినీ రక్షిస్తామని, రాజ్యాంగాన్ని ఫాలోఅవుతామని ఆయన అన్నారు. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ మాట్లాడుతూ.. మేం గత 17 నెలల్లో చేసింది, గత 17 ఏళ్లలో ఎవరూ చేయలేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల గురించి కేంద్రాన్ని ప్రశ్నిస్తే, వాళ్లు ఎటువంటి సమాధానం ఇవ్వడంలేదన్నారు. అన్ని సంస్థలను ప్రైవేటుపరం చేశారన్నారు. బీహార్‌లో విద్యుత్తు చాలా ఖరీదైందని, మేం అధికారంలోకి వస్తే 200 యూనిట్ల ఉచిత కరెంటును అందిస్తామని తేజస్వి యాదవ్ తెలిపారు. 10 కేజీల బియ్యం కూడా ఉచితంగా అందివ్వనున్నట్లు చెప్పారు. ఇండియా కూటమికి మమతా బెనర్జీ సపోర్టు ఇస్తున్న అంశంపై మల్లిఖార్జున్ ఖర్గే స్పందించారు. బయటి నుంచి సపోర్టు ఇస్తామని తొలుత మమత చెప్పిందని, ఇండియా కూటమి ఏర్పడితే అప్పుడు ప్రభుత్వంలో కలుస్తామని ఆమె ఇటీవల పేర్కొన్నట్లు ఖర్గే తెలిపారు. కాబట్టి ఆమె తమతోనే ఉన్నట్లు వెల్లడించారు. మమతా బెనర్జీపై వ్యాఖ్యలు చేసిన అధిర్ రంజన్ చౌదరీని ఖర్గే తప్పుపట్టారు.

## పల్నాడు జిల్లా కలెక్టర్‌గా లట్కర్ శ్రీకేశ్ బాలాజీ

### మూడు జిల్లాలకు కొత్త ఎస్పీల నియామకం

### తిరుపతికి హర్షవర్ధన్, పల్నాడుకు మల్లికాగార్గ్

### అనంతపురం ఎస్పీగా గౌతమిశాలి

అమరావతి,మే18 : పల్నాడు జిల్లా కలెక్టర్‌గా లట్కర్ శ్రీకేశ్ బాలాజీతో పాటు మూడు జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. పల్నాడు ఎస్పీగా మల్లికా గార్గ్, తిరుపతి ఎస్పీగా హర్షవర్ధన్, అనంతపురం ఎస్పీగా గౌతమి సాలిని నియమించింది. ఏపీలో పోలింగ్ రోజు, ఆ తర్వాత చెలరేగిన హింసపై కేంద్ర ఎన్నికల సంఘంతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీతో భేటీ తర్వాత అసహనం వ్యక్తం చేస్తూ మూడు జిల్లాలకు చెందిన కీలక ఉన్నతాధికారులపై కొరడా ఝుళిపించింది. పల్నాడు, అనంతపురం జిల్లా ఎస్పీలపై సస్పెన్షన్ వేటు వేసిన ఈసీ.. ఇద్దరినీ వెంటనే విధుల్లోంచి తప్పించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్, డీజీపీలను ఆదేశించింది. అలాగే, పల్నాడు జిల్లా కలెక్టర్, తిరుపతి ఎస్పీలను బదిలీ చేయడంతో పాటు శాఖాపరమైన చర్యలకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఏపీలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన అల్లర్లు తీవ్ర కలకలం రేపాయి. పోలింగ్ జరిగిన మరుసటి రోజు కూడా చాలా చోట్ల టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య పెద్ద ఎత్తున ఘర్షణ చోటు చేసుకుంది. ఈ అల్లర్లను సీరియస్ గా తీసుకున్న ఈసీ ఆయా జిల్లాల ఎస్పీలను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. సస్పెండ్ చేసిన ఎస్పీల స్థానంలో కొత్త ఎస్పీలను నియమిస్తూ ఎన్నికల సంఘం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. తిరుపతి జిల్లా ఎస్పీగా హర్షవర్ధన్, పల్నాడు జిల్లా ఎస్పీగా మల్లికాగార్గ్, అనంతపురం జిల్లా ఎస్పీగా గౌతమిశాలిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే పల్నాడు జిల్లా కలెక్టర్ గా లట్కర్ శ్రీకేష్ బాలాజీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ ముగిసిన తర్వాత పల్నాడు, అనంతపురం, తిరుపతి జిల్లాల్లో అల్లర్లు జరిగాయి. దీంతో ఎన్నికల కమిషన్ వెంటనే చర్యలు చేపట్టి మూడు జిల్లాల్లో ఉన్న ఎస్పీలను బదిలీ చేసింది. దీంతో ఈ పోస్టులు ఖాళీ అయ్యాయి. ఎస్పీ స్థాయి ఐపీఎస్ అధికారులు లేరని.. మూడు పోస్టులకు ఏపీ ప్రభుత్వం ఐదుగురు పేర్లతో కూడిన ప్యానల్‌ను పంపించింది. శనివారం ఉదయం మళ్లీ సీఎస్ జవహర్‌రెడ్డికి ఎన్నికల కమిషన్ లేఖ పంపించింది.

## టీఎస్ ఎప్‌సెట్ -2024 ఫలితాలు విడుదల

హైదరాబాద్ : టీఎస్ ఎప్‌సెట్ -2024 ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి కలిసి విడుదల చేశారు. అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్‌లో 89.66 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇందులో అమ్మాయిలో 90.18 శాతం, అబ్బాయిలు 88.25శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంజినీరింగ్ స్ట్రీమ్‌లో 74.98 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇందులో అమ్మాయిలు 75.85 శాతం, అబ్బాయిలు 74.98 శాతం ఉత్తీర్ణత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల ప్రవేశ పరీక్షలకు 91,633 మంది విద్యార్థులు హాజరు కాగా, 82,163 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంజినీరింగ్ విభాగంలో 2,40,618 మంది విద్యార్థులు హాజరు కాగా, 1,80,424 మంది ఉత్తీర్ణత సాధించారు. టీఎస్ ఎప్‌సెట్ పరీక్షలు మే 7, 8వ తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం వారికి, 9, 10, 11 తేదీల్లో ఇంజినీరింగ్ వారికి పరీక్షలను నిర్వహించిన సంగతి తెలిసిందే.

# సంపాదకీయం

ఆదివారం 19-05-2024


## ట్రెండింగ్ అవుతున్న డ్రై ప్రమోషన్

సాఫ్ట్‌వేర్, బ్యాంకింగ్, ఈ-కామర్స్ తదితర రంగాల్లో పనితీరులో ఎప్పటికప్పుడు సరికొత్త పోకడలు వాడుకలోనికి రావడం మనం చేస్తూనే ఉన్నాము. ప్రధానంగా కోవిడ్ సంక్షోభంలో సాఫ్ట్ వేర్ రంగంలో వర్క్ ఫ్రమ్ హోమ్, ఆ తర్వాత మూన్‌లైటింగ్, కాఫీ బ్యాడ్జింగ్, క్వైట్ క్విటింగ్ పేరుతో జాబ్ మార్కెట్లో కొత్త ట్రెండ్‌లు చూస్తూ వచ్చాము. దానిలో భాగంగానే ఇప్పుడు డ్రై ప్రమోషన్ అనే కొత్త ట్రెండ్ ప్రచారంలోకి వచ్చింది.ప్రభుత్వ రంగంలో నైనా ప్రైవేటు రంగంలోనైనా ఉద్యోగుల ప్రాథమిక లక్ష్యం తాను పనిచేసే సంస్థలో వేతనాలు సౌకర్యాల పెరుగుదలతో కూడిన పదోన్నతి సాధించడం. సాధారణంగా ఉద్యోగికి లభించే ప్రమోషన్ అతను పనిచేస్తున్న కాలాన్ని బట్టి అతని పనిచేస్తున్న తీరును బట్టి అతని నైపుణ్యాన్ని బట్టి పదోన్నతి కల్పించడం జరుగుతుంది.ఉద్యోగులు తనకు పదోన్నతి లభించడాన్ని సంతోషంగా భావిస్తారు. కారణం తనకు హోదాతో పాటు వేతనం పెంపు ఉంటుందని. అలా కాకుండా పదోన్నతి వచ్చి, వేతనంలో స్వల్ప పెరుగుదల వచ్చినా అటువంటి పదోన్నతిని తిరస్కరిస్తూ గత ఉద్యోగ బాధ్యతలను కొనసాగించే వాళ్ళు కూడా లేకపోలేదు. ప్రస్తుతం పదోన్నతులు విషయంలో పై పరిస్థితులకు భిన్నంగా ప్రపంచ జాబ్ మార్కెట్‌లో కొత్త ధోరణులు పుట్టుకొస్తున్నాయి. వాటిలో ప్రస్తుతం చర్చల్లో కనిపిస్తున్న ట్రెండ్ 'డ్రై ప్రమోషన్' ఈ ట్రెండ్ ప్రకారం ఉద్యోగికి ప్రమోషన్ ఇవ్వడం ద్వారా కంపెనీలో హోదా పెరుగుతుంది. పని భారం పెరుగుతుంది. బాధ్యతలు విస్తరిస్తాయి. కానీ వేతనం, ప్రోత్సాహకాలు మాత్రం మారవు. అంటే ప్రమోషన్ పేరిట లభించిన అదనపు బాధ్యతలను ఏ విధమైన అదనపు ద్రవ్య ప్రయోజనాలు లేకుండా నిర్వర్తించవలసి ఉంటుంది. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో పరిశీలిస్తే.. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం, వేగంగా మార్పులు సంతరించుకుంటున్న సాంకేతికత, పరిశ్రమ అవసరాలు, సంక్షోభ పరిస్థితులు ఇవన్నీ కలిసి జాబ్ మార్కెట్లో ఈ నయా ట్రెండ్‌ను సృష్టించాయికోవిడ్ సమయంలో సాఫ్ట్ వేర్ రంగానికి మంచి భూమ్ వచ్చింది. సాఫ్ట్‌వేర్ నిపుణులను అత్యధిక వేతనాలు ఇచ్చి అత్యధికులను నియమించుకున్నాయి కంపెనీలు. అయితే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం, మధ్య ప్రాచ్యంలో అస్థిర పరిస్థితులు వంటి కారణాల వల్ల మార్కెట్‌కు అనుకూల పరిస్థితులు లేవు. దీంతో చిన్న చిన్న స్టార్టప్స్ నుంచి బడా బడా టెక్ కంపెనీల వరకు ప్రాజెక్ట్‌ల కొరత తీవ్రంగా వేధించడం మొదలయ్యింది. ఈ సంక్షోభం నుంచి బయటపడేందుకు ఉత్పాదక వ్యయంలో తగ్గింపుకు చర్యలు తీసుకుంటున్నాయి. ఈ దిశగా అన్ని కంపెనీలు ఆచితూచి అడుగులు వేస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పలు కంపెనీలు భారీగా ఉద్యోగులను తగ్గించుకోవడం ప్రారంభించాయి. కొత్త నియామకాలు చేపట్టడం ఆపేశాయి. లేఆఫ్స్, రిమోట్ వర్క్, కృత్రిమ మేధ వినియోగం పేరుతో పొదుపు మంత్రాన్ని జపిస్తున్నాయి. గతంలో ఆఫర్ లెటర్ ఇచ్చిన వారిని సైతం ఆఫీసులకు పిలవడం మానేసాయి. దాదాపు అన్ని కంపెనీలు జీతాల పెంపు నిలిపేశాయి. ఉన్నత హోదాలో ఉండి అధిక జీతాలు పొందే వారిపై వేటు వేయడం ఆరంభించాయి. ఇదే సమయంలో వీరి స్థానాన్ని భర్తీ చేయడానికి జూనియర్లకు ప్రమోషన్ ఇవ్వడం మొదలు పెట్టాయి. అయితే ప్రమోషన్ పొందిన ఈ ఉద్యోగులకు మాత్రం హోదా పెంచారు తప్ప వేతనంలో కానీ, సౌకర్యాలలో కానీ ఏ విధమైన పురోగతి లేకుండా గత వేతనంతోనే అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగింది. అయితే వేతన పెరుగుదల లేకుండా జూనియర్ ఉద్యోగులు దీనిని స్వీకరిస్తారా? అంటే స్వీకరించక తప్పని పరిస్థితి నేడు నెలకొంది. నేడు చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు లేఆఫ్ ఇస్తున్న సంగతి నిత్యం చూస్తూనే ఉన్నాం. ఈ సమయంలో ఉన్న ఉద్యోగం ఉంటుందా.. ఉడుతుందా? అనే ఆందోళనకరమైన స్థితిలో కంపెనీ ఉద్యోగులు తమ విధులను నిర్వహిస్తున్నారుకంపెనీలు ప్రతిపాదించే ఈ 'డ్రై ప్రమోషన్' ట్రెండ్‌తో ఉద్యోగుల్లో ప్రమోషన్ వచ్చిందనే ఆనందం కన్నా బాధ్యతలు, పనిభారం పెరగడంతో వారిలో అశాంతి నెలకొనడం అత్యంత సహజం. అయితే కంపెనీ ప్రతిపాదనను తిరస్కరించే ధైర్యం మాత్రం ఉద్యోగులలో కనిపించడం లేదు. ఒకవేళ డ్రై ప్రమోషన్‌ను ఉద్యోగులు తిరస్కరిస్తే భవిష్యత్‌లో కంపెనీ నుండి సమస్యలు ఎదురు కావచ్చు అనే భయం కూడా వారిని వెంటాడుతోంది. దీనిని అవకాశంగా తీసుకున్న కంపెనీలు తమ ఉత్పాదక వ్యయం తగ్గించుకుని లాభాలు నిలబెట్టుకోవడానికి ఓ విన్నూత ట్రెండ్‌గా ఈ డ్రై ప్రమోషన్ ఉపయోగపడుతూ ఉంది.

# నేరం రుజువైతే ప్రజ్వల్‌పై చర్యలు తీసుకోండి..

### సెక్స్ స్కాండల్ కేసుపై దేవె గౌడ





ఢిల్లీ , కర్ణాటకలో జేడీఎస్ ఎంపీ, మాజీ ప్రధాని దేవె గౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణ సెక్స్ స్కాండల్ కేసు దేశవ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నేడు 92వ పుట్టినరోజు జరుపుకుంటున్న దేవెగౌడ (ఆవలవ ఉనీలిటజీ) తన మనవడు ప్రజ్వల్‌పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలపై తొలిసారి స్పందించారు. నేరం రుజువైతే ప్రజ్వల్‌పై చర్యలు తీసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. అయితే, లైంగిక వేధింపులు, మహిళ కిడ్నాప్ ఆరోపణలు ఎదుర్కొంటున్న తన కుమారుడు జేడీఎస్ ఎమ్మెల్యే హెచ్‌డీ రేవణ్ణపై మాత్రం తప్పుడు కేసులు పెట్టారని మాజీ ప్రధాని ఆరోపించారు.'ఈ కేసు కోర్టు పరిధిలో ఉన్నందున దీనిపై నేను మాట్లాడదల్చుకోలేదు. ప్రజ్వల్ రేవణ్ణ విదేశాలకు వెళ్లిపోయాడు. నేరం రుజువైతే ప్రజ్వల్‌పై చర్యలు తీసుకోవడానికి మా నుంచి ఎలాంటి అభ్యంతరం లేదు. బాధిత మహిళలకు న్యాయం జరగాలి. నష్ట పరిహారం అందించాలి. కానీ రేవణ్ణపై వచ్చిన ఆరోపణలపై ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలి. ఈ కేసులను ఎలా సృష్టించారో చూడాలి. ఒకే కేసులో కొందరికి బెయిల్ ఇచ్చారు. రేవణ్ణ విషయంలో సోమవారం తీర్పు వెలువడే అవకాశం ఉంది' అని దేవె గౌడ అన్నారు.ఈ కేసు గురించి హెచ్‌డి కుమారస్వామి తమ కుటుంబం మొత్తం తరపున మాట్లాడారని దేవె గౌడ తెలిపారు. జరిగినదంతా పరిశీలిస్తే తమ కుటుంబం పరువు తీసేందుకు, రాజకీయంగా దెబ్బతీసేందుకు కుట్ర జరిగినట్లు అనిపిస్తోందన్నారు. ఈ కుట్రలో చాలా మంది ప్రమేయం ఉందని వారి పేర్లను ప్రస్తావించదల్చుకోలేదని దేవె గౌడ పేర్కొన్నారు. ఎవరి ప్రమేయం ఉన్నా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. 'దేవరాజే గౌడ ఏం మాట్లాడారో మీడియాలో చూశాం. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా కుమారస్వామి వీటన్నింటిపై చురుగ్గా స్పందిస్తున్నారు. అన్ని విషయాలపై ఆయనే మాట్లాడతారు. ఈ సమయంలో నేను ఏమీ వ్యాఖ్యానించలేను' అని దేవె గౌడ అన్నారు.

# రైతుల పట్ల సానుకూల నిర్ణయాలు తీసుకోవాలి : వినోద్ కుమార్





హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే కేబినెట్ సమావేశంలో రైతుల పట్ల సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నట్లు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు.సాయంత్రం జరిగే కేబినెట్‌లోనైనా రైతుల గురించి మంచి నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నాం. రైతుబంధు పథకం గురించి చర్చించాలి. ప్రధానితో సహా చాలా మంది రైతుబంధు పథకాన్ని స్వాగతించారు. పీఎం కిసాన్ పథకానికి స్ఫూర్తి రైతుబంధు అని పేర్కొన్నారు. పంట కోతల తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుబంధు ఇచ్చింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు రైతు భరోసా అమలు కాలేదు. రైతుభరోసా అమలు చేసి ఎకరాకు రూ. 15 వేలు ఇవ్వాలి. రైతుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నానని వినోద్ కుమార్ పేర్కొన్నారు.వరి పండించిన రైతులకు రూ. 500 బోనస్ ఇవ్వాలి. బోనస్‌ను బోగస్‌గా మార్చకండి. నిన్న బీఆర్ఎస్ చేసిన నిరసనలకు మంచి స్పందన వచ్చింది. బోనస్, మద్దతు ధర విషయంలో రేవంత్ రెడ్డి మాట తప్పారు. మీరు ముందే చెబితే డిపాజిట్ కూడా రాకపోవు. అకాల వర్షాలతో ధాన్యం తడిసింది. వరి ధాన్యానికి కనీస మద్దతు ధర ఇవ్వాలి. రైతుల క్వింటాల్ ధాన్యం రూ. 1800కే అమ్ముకుంటున్నారు. కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి అని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.

# డబ్బులు డబుల్ చేసి ఆశ చూపిన నేరగాళ్లు.. ఆపై ఏం చేశారంటే..

హైదరాబాద్ :స్టాక్ ట్రేడింగ్ పేరుతో రోజురోజుకు మోసాలు పెరుగుతున్నాయి. ఆన్లైన్లో ట్రేడింగ్ పేరుతో జరుగుతున్న మోసాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.ప్రతిరోజు ట్రేడింగ్ పేరుతో వస్తున్న మోసాలను పోలీసులు అనలైజ్ చేస్తున్నారు. రెండు నెలల వ్యవధిలోనే తెలంగాణ వ్యాప్తంగా సుమారు 213 మంది బాధితులు ట్రేడింగ్ బారినపడి మోసపోయినట్లు పోలీసులు విచారణలో బయటపడింది. ట్రేడింగ్ ఎలా చేయాలో మొదలుపెట్టి ఎక్కువ మొత్తంలో లాభం వస్తుందని నమ్మించి అధిక మొత్తం పెట్టుబడి పెట్టేలాగా బాధితులను ప్రేరేపిస్తున్నారు.హైదరాబాద్?కు చెందిన ఒక వ్యాపారికి మార్చి 11న ఇంటర్నేషనల్ స్టాక్ ట్రేడింగ్ అకౌంట్ పేరుతో ఒక మెసేజ్ వచ్చింది. ట్రేడింగ్ చేయాలో సలహాలు ఇస్తామంటూ మొదలైన సంభాషణ అధిక పెట్టుబడులు పెట్టేంతవరకు బాధితుడిని ప్రేరేపించారు. దీంతో వారి సలహాలు సూచనలు విన్న తర్వాత పలు దఫాలుగా రూ. 30 లక్షల రూపాయలను వీరు చెప్పిన ఖాతాకు బదిలీ చేశారు. ఆ డబ్బులు కాస్త రెట్టింపు కావడంతో బాధితుడు సైతం ఇది నిజమేమోనని నమ్మాడు. అలా మొత్తం రూ.13 కోట్ల వరకు లాభం చూపించారు. ఆన్లైన్ అప్?లో చూపిస్తున్న రూ.13 కోట్ల రూపాయలలో ఐదుకోట్ల రూపాయలను తన బ్యాంక్ ఖాతాకు విత్ డ్రా చేసుకోవాలని బాధితుడు భావించాడు. అయితే విత్ డ్రా కోసం టాక్స్ రూ.1.3 కోట్లు చెల్లించాలని నేరగాళ్లు బాధితుడిని నమ్మించారు. దీంతో అనుమానం వచ్చిన బాధితుడు తిరిగి వారిని ప్రశ్నించడంతో బాధితుడి నంబర్?ను బ్లాక్ చేశారు. పెట్టుబడి పెట్టిన డబ్బు మొత్తం నేరగాళ్ల బ్యాంక్ ఖాతాల్లోకి బదిలీ అయింది.ఇలా స్టాక్ ట్రేడింగ్ పేరుతో వస్తున్న మెసేజ్?లు, ప్రకటనలు, లింకులు క్లిక్ చేయవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల కాలంలో ట్రేడింగ్?కు విపరీతంగా డిమాండ్ పెరిగింది. దీంతో ట్రేడింగ్ గురించి అవగాహన లేని వారు ఈజీగా మోసపోతున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. స్టాక్ ట్రేడింగ్ పేరుతో వచ్చే మోసాలతో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తమ డిమాట్ అకౌంట్ వివరాలను ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ ఆన్లైన్ ట్రేడింగ్ పేరుతో పదే పదే మెసేజ్లు వస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని హెచ్చరిస్తున్నారు. గత ఏడాది స్టాక్ ట్రేడింగ్ పేరుతో తెలంగాణ వ్యాప్తంగా 600 మంది బాధితులు మోసపోయారు.



# దారుణం.. కన్న తల్లితోపాటు ఇద్దరు కూతుళ్లను హతమార్చిన కసాయి..!



హైదరాబాద్ :రాను రానూ మనుషుల్లో మానవత్వం మంటగలుస్తోంది. చాలా మంది చిన్న చిన్నపాటి సమస్యలనూ పెద్దవి చేసి, చివరకు హత్యలు చేసేందుకు కూడా వెనుకాడడం లేదు. కనీసం చిన్న పిల్లలు అని కూడా దారుణంగా ప్రవర్తిస్తున్నారు.ఖమ్మం జిల్లాలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. క్షణికావేశంలో ఓ వ్యక్తి పదేళ్ళలోపు ఇద్దరు పిల్లలతో పాటు కన్న తల్లిని హతమార్చాడు. ఖమ్మం జిల్లాలో ఈ దారుణం వెలుగు చూసింది.తల్లాడ మండలం గోపాలపేట గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్వర్లు ఆస్తి కోసం తన తల్లితో పాటు ఇద్దరు కుమార్తెలను అత్యంత పాశవికంగా హతమార్చాడు. తన పేరుపై ఆస్తి రాసివ్వడం లేదని కోపం పెంచుకున్న వెంకటేశ్వర్లు.. తల్లి పిచ్చమ్మ(60)ను గొంతు నులిమి చంపాడు. అనంతరం అభం శుభం తెలియని ఇద్దరు కుమార్తెలు నీరజ(10), ఝాన్సీ(6)లను హతమార్చి పరారయ్యాడు.పొలం తన పేరుపై రాయాలంటూ వెంకటేశ్వర్లు కొన్నేళ్ళుగా తల్లిని వేధిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే మరోసారి కుటుంబంలో ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో తల్లితోపాటు ఇద్దరు కన్న పిల్లలను చంపేశాడు దుర్మార్గుడు. ఇందుకు సంబంధించి స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, వెంకటేశ్వర్లు ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని, రెండేళ్ల క్రితం భార్యను కూడా హత్య చేశాడని స్థానికులు తెలిపారు.

# అంగన్ వాడీ టీచర్?ను అడవిలోకి తీసుకెళ్ళి.. ఆపై దారుణం..




ములుగు జిల్లాలో రెండు రోజుల క్రితం జరిగిన అంగన్వాడీ టీచర్ మర్డర్ మిస్టరీ సంచలనం సృష్టించింది. విధులు ముగించుకొని ఇంటికి బయలుదేరిన ఆ మహిళ తాడ్వాయి శివారు అడవిలో దారుణంగా హత్యకు గురైంది.ఈ మర్డర్ మిస్టరీని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తాడ్వాయి పోలీసులు 48 గంటల వ్యవధిలోనే ఛేదించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్?కు తరలించారు.ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన రడం సుజాత అనే మహిళ తాడ్వాయి మండలం కాటాపూర్?లో అంగన్ వాడీ టీచర్?గా విధులు నిర్వహిస్తుంది. విధులు ముగించుకొని ఇంటికి బయలుదేరిన సుజాత ఎంతసేపటికీ ఇంటికి రాలేదు. అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేశారు. విచారణ జరుపుతున్న క్రమంలోనే సుజాత శవమై విగతజీవిగా కనిపించింది. తాడ్వాయి మండలం నాంపల్లి శివారు అడవిలోకి తీసుకెళ్ళి చున్నీతో గొంతు నులిమి హత మార్చారు. ఈ హత్యకు ముందు ఆమెపై అత్యాచారం జరిగిన ఆనవాళ్లు గుర్తించారు. అంగన్ వాడీ టీచర్ మర్డర్ మిస్టరీని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి కేవలం 48 గంటల వ్యవధిలోనే డిటెక్ట్ చేశారు. సీసీ కెమెరా ఫుటేజ్ ు టెక్నికల్ డేటా ఆధారంగా కేసును ఛేదించిన పోలీసులు వివరాలు మీడియా ముందు వెల్లడించారు.నిందితులు ఇద్దరూ ఏటూరునాగరం మండలం రొయ్యూర్ గ్రామానికి చెందిన రామయ్య, జంపయ్యగా గుర్తించారు. కాటపూర్?లో విధులు ముగించుకొనిబస్సు కోసం ఎదురు చూస్తున్న సుజాత బస్సు మిస్సవడంతో రామయ్య తన బైక్?పై తీసుకెళ్ళాడు. మార్గమధ్యలో తన స్నేహితుడు జంపయ్యతో కలిసి అత్యాచారం చేసి హత్యకు పాల్పడ్డట్లు పోలీసులు తెలిపారు. హత్య అనంతరం ఆమె మెడలోని 3 తులాల బంగారు పుస్తెల తాడు, యిఓ కార్డు అపహరించుకు పోయారు. సీసీ కెమెరా ఫుటేజ్?తో పాటు, కాల్ డేటా ఆధారంగా పోలీసులు అత్యంత చాకచక్యంగా ఈ మర్డర్ మిస్టరీని ఛేదించారు. 48 గంటలలోపే మర్డర్ మిస్టరీని ఛేదించిన తాడ్వాయి ఎస్ఐ అండ్ టీమ్?ను జిల్లా ఎస్పీ శబరీష్, డీఎస్పీ రవీందర్ అభినందించారు.

# ప్రజల మన్ననలను పొందిన రాజకీయవేత్త నీలం సంజీవరెడ్డి

### -నేడు ఆయన జయంతి

భారత రాష్ట్రపతి గా, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గా, లోక్‌సభ సభాపతి గా, ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, సంయుక్త మద్రాసు రాష్ట్రంలో మంత్రిగా, కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడిగా వివిధ పదవులను అలంకరించి, ప్రజల మన్ననలను పొందిన రాజకీయవేత్త నీలం సంజీవరెడ్డి. ఒక్క సారి ఎం .ఎల్.ఎ ఐతే కోట్లకి పడగలు ఎత్తుతు రాజకీయ వారసత్వాన్ని ప్రోత్సహిస్తున్న తరుణంలో వాటిని వ్యతిరేకించి ఎలాంటి హంగు ఆర్భాటాలకి పోకుండా నిస్వార్థ సేవలు అందించిన ప్రజా నాయకుడు నీలం సంజీవ రెడ్డి. ముఖ్యంగా లోకసభాపతిగా ఎన్నిక కాగానే తన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి అధికారపక్ష -ప్రతిపక్షం మంచి వాతావరణం ఏర్పరచి స్పీకర్ పదవికే వన్నె తెచ్చిన రాయలసీమ రాజకీయ ఆణిముత్యం మన నీలం సంజీవరెడ్డి. అనంతపురం జిల్లా, ఇల్లూరు గ్రామంలో 1913, మే 19 న రైతుబిడ్డగా సంజీవరెడ్డి జన్మించాడు. మద్రాసు దివ్యజ్ఞాన సమాజం పాఠశాలలోను, అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోను చదువుకున్నాడు. 1935 జూన్ 8 న నాగరత్నమ్మను పెళ్ళి చేసుకున్నాడు.

# భారీగా కేంద్ర బలగాలు...

విజయవాడ, మే 18 ఫలితాల తర్వాత కూడా ఏపీలో అల్లర్లు జరుగుతాయా? కేంద్ర నిఘా వర్గాల హెచ్చరిక దేనికి సంకేతం? అధికార పార్టీ ఓడిపోయి అల్లర్లకు దిగుతుందా? లేకుంటే గెలిచామని అధికార పార్టీ విపక్షాలపై దాడి చేస్తుందా? ఇప్పుడు దీనిపైనే ఆసక్తికర చర్చ నడుస్తోంది. ఏపీలో పోలింగ్ నాడు చాలా ప్రాంతాల్లో హింస రేగిన సంగతి తెలిసిందే. అది రెండు రోజులపాటు కొనసాగింది. ఎలక్షన్ కమిషన్ సీరియస్ చర్యలతో పాటు కేంద్ర బలగాలు రావడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. అయితే ఫలితాల తరువాత హింస మరింత పెరుగుతుందని కేంద్ర నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. దీంతో ఫలితాల తర్వాత రెండు వారాల పాటు కేంద్ర బలగాలు ఏపీలో కొనసాగనున్నాయి.ఏపీలో అధికార పార్టీ ఓడిపోతే.. ఆ ఫ్రస్టేషన్లో దాడులు జరిగే అవకాశం ఉంది. గెలిచామన్న ఆనందంలో తెలుగుదేశం కూటమి శ్రేణులు దాడులు చేసే అవకాశం ఉంది. అంటే కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల మేరకు వైసిపి ఓడిపోతుందన్న సంకేతాలు వచ్చాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే వైసీపీ నేతలు చాలా చోట్ల రీపోలింగ్ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. చాలా చోట్ల రిగ్గింగ్ కూడా జరిగిందని ఆరోపణలు చేస్తున్నారు. అటు కొంతమంది సీనియర్లు చేస్తున్న వ్యాఖ్యలు భయంతో కూడుకున్నవే నన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. తాజాగా కేంద్రం అల్లర్లు జరిగే అవకాశం ఉందని అప్రమత్తం చేసిందంటే.. వైసీపీ అధికారం కోల్పోవడం ఖాయమని.. ఆ ఓటమిని జీర్ణించుకోలేక ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు అల్లర్లకు తెగబడే ఛాన్స్ ఉందని హెచ్చరించి ఉండొచ్చునని విశ్లేషిస్తున్నారు.అదే సమయంలో మరో వాదన కూడా బలంగా వినిపిస్తోంది. ఈ ఎన్నికల్లో అధికార పార్టీకి దీటుగా టిడిపి శ్రేణులు నిలబడ్డాయి. వైసీపీ అధికారంలోకి వస్తే టిడిపి శ్రేణుల అంతు చూద్దామని.. భావనలో వైసీపీ శ్రేణులు ఉండొచ్చని.. అందుకే కేంద్ర నిఘా వర్గాలు ఎన్నికల ఫలితాల తర్వాత ఏపీలో పలు ప్రాంతాల్లో దాడులు జరిగే అవకాశం ఉందని హెచ్చరించినట్లుగా మరికొందరు విశ్లేషిస్తున్నారు. అయితే ఫలితాలు తమకు అనుకూలంగా వస్తాయని కూటమి పార్టీల ధీమా.. అధికార వైసీపీ శ్రేణుల నుంచి వినిపించడం లేదు. పోలింగ్ పెరగడం, ఉద్యోగ, ఉపాధ్యాయవర్గాలు వ్యతిరేకించడం, యువత పెద్ద ఎత్తున ఓట్లు వేయడంతో ఒక రకమైన అనుమానం అధికార పార్టీలో ఉంది. అందుకే కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికతో ఎక్కువగా వైసీపీ భయపడుతోందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి. ఉత్తరాది రాష్ట్రాల మాదిరిగా రాజకీయ హింస చెలరేగింది. పోలింగ్ నాడు ప్రారంభమైన హింస.. రెండు రోజుల తర్వాత కూడా కొనసాగింది. ఎక్కడ ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. ఇప్పటివరకు ఫ్యాక్షన్ రాజకీయాలు సినిమాల్లో చూడడం తప్ప.. నేరుగా చూడడం ఇదే తొలిసారి. దీనిపై ఎలక్షన్ కమిషన్ కూడా సీరియస్ అయ్యింది. జాతీయస్థాయిలో ఏపీ పరువు పోయింది. కేంద్ర బలగాలు మొహరించాయి. ఫలితాలు వచ్చాక రెండు వారాలపాటు ఏపీలో ఈ బలగాలు కొనసాగనున్నాయి.ఏపీలో పరిస్థితి చూసి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. కర్రలు రాళ్లతో దాడులు జరిగి ఆయా ప్రాంతాలు రక్తసిక్తంగా మారుతున్నాయి. చాలా ప్రాంతాలు యుద్ధ భూమిని తలపిస్తున్నాయి. జనాలు ఆందోళనతో ఉన్నారు. ఇప్పుడే ఇలా ఉంటే.. ఫలితాలు వచ్చాక పరిస్థితి ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు. ఈ పరిస్థితికి ముమ్మాటికి పోలీస్ శాఖ తీరే కారణం. కొందరు అధికారులు ప్రభుత్వ పెద్దల అడుగులకు మడుగులొత్తడంతో ఈ పరిస్థితి వచ్చింది అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ముందుగానే పరిస్థితిని తమ అదుపులోకి తెచ్చుకొని ఉంటే హింస ఈ స్థాయిలో పెరిగి ఉండేది కాదు అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.గతంలో రాయలసీమకే పరిమితమైన ఫ్యాక్షన్.. రాష్ట్రవ్యాప్తంగా వెలుగు చూస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటివరకు బీహార్ కు ఉన్న అపవాదు ఏపీకి విస్తరించే అవకాశం కనిపిస్తోంది. పోలింగ్ నాడు చెదురు మదురు ఘటనలు చోటు చేసుకోవడం సర్వసాధారణం. కానీ పోలింగ్ నాడే పరిస్థితి అదుపు తప్పింది. తరువాత రెండు రోజులపాటు అలానే కొనసాగింది. ఎలక్షన్ కమిషన్ కలుగజేసుకోవడంతో పరిస్థితి కొంత అదుపులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాల తర్వాత పరిస్థితి ఎలా ఉంటుందోనన్న చర్చ నడుస్తోంది. ఏపీలో నెలకొన్న పరిస్థితులు, రానున్న రోజులను తలుచుకుంటే రాష్ట్రం ఎలా మారబోతుందోనన్న ఆందోళన రెట్టింపు అవుతోంది. కచ్చితంగా ఎలక్షన్ కమిషన్ తో పాటు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించాల్సిన అవసరం ఉంది. లేకుంటే ఏపీలో జరిగే నష్టానికి మూల్యం తప్పదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# మహానాడుకు దూరంగా టీడీపీ

తిరుపతి, మే 18 మహానాడు.. తెలుగుదేశం పార్టీకి పండుగ రోజు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా యాట మే 28న, దానికి ముందు ఒకరోజు, తరువాత ఒకరోజు పసుపు పండుగ మహానాడును నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పార్టీ ఆవిర్భావం నుంచి ఈ ఆనవాయితీ కొనసాగుతోంది. కానీ ఈసారి ఎన్నికల కారణంగా మహానాడు ను రద్దు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో.. పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించడం కుదరని పని. అందుకే రద్దు చేస్తూ చంద్రబాబు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఎన్టీఆర్ జయంతి సందర్భంగా టిడిపి మహానాడు ను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ. మూడు రోజులపాటు నిర్వహించే మహానాడుకు భారీ సంఖ్యలో టిడిపి శ్రేణులు వస్తాయి. అధికారంలో ఉన్నా లేకున్నా పసుపు పండుగను ఘనంగా నిర్వహించడం కొనసాగుతూ వస్తోంది.అయితే ఈ ఏడాది ఎన్నికలతో ఆ ఆనవాయితీకి బ్రేక్ పడింది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. ఈనెల 13న పోలింగ్ జరిగింది. జూన్ 4న ఫలితాలను వెల్లడించనున్నారు. గత మూడు నెలలుగా టిడిపి శ్రేణులు అహోరాత్రులు శ్రమించాయి. క్షణం తీరిక లేకుండా గడిపాయి. మరోవైపు మహానాడు పార్టీ కార్యక్రమం కావడంతో ఎన్నికల కోడ్ అడ్డంకి గా మారింది. ఈ తరుణంలో మహానాడు ను చంద్రబాబు రద్దు చేసినట్లు సమాచారం. 2019 ఎన్నికల్లో సైతం ఇదే మాదిరిగా మహానాడు రద్దు అయ్యింది. ఆ ఎన్నికల్లో మే 23న ఫలితాలను ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ ఘోరంగా ఓడిపోయింది. దీంతో పార్టీ శ్రేణులు డీలా పడ్డాయి. దీంతో మహానాడును నిర్వహించలేదు. అటు తరువాత సంవత్సరం ప్రకాశం జిల్లాలో మహానాడు నిర్వహించి పార్టీకి జవసత్వాలు నింపారు చంద్రబాబు. 2014 ఎన్నికల్లో సైతం ఇదే పరిస్థితి ఎదురైంది. ఆ ఏడాది ఎన్నికల్లో గెలిచిన తర్వాత మహానాడు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కూటమి గెలిస్తే? చంద్రబాబు సీఎం బాధ్యతలు తీసుకున్నాక మహానాడును నిర్వహిస్తారని తెలుగుదేశం పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి

# పిఠాపురానికి మహర్ధశ

కాకినాడ, మే 18 ఏపీలో ఎన్నికల ఫలితాలపై ఇప్పుడిప్పుడే క్లారిటీ వస్తోంది. పోటీ చేస్తున్న అభ్యర్థులు దాదాపు ఒక స్పష్టతకు వస్తున్నారు.గట్టి ఫైట్ ఉన్న నియోజకవర్గాలను తప్పించి? మిగిలిన వాటిలో మాత్రం గెలుపు, ఓటమి పైన అభ్యర్థులు ఒక స్థిరమైన నిర్ణయానికి వస్తున్నారు. కానీ ఫలితం ప్రకటించే వరకు గెలుస్తామన్న ధీమాను వ్యక్తం చేస్తూ ముందుకు సాగాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే ఏపీలో హాట్ నియోజకవర్గంగా పిఠాపురం నిలుస్తోంది. 2019 ఎన్నికల్లో రెండు చోట్ల ఓడిపోయిన పవన్? ఎన్నికల్లో మాత్రం పిఠాపురంలో అత్యధిక మెజార్టీతో గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టాలని భావిస్తున్నారు. అదే సమయంలో వైసీపీ అభ్యర్థి వంగా గీత గెలుపు కోసం ఆ పార్టీ శ్రేణులు గట్టిగానే ప్రయత్నం చేశాయి.అయితే రాష్ట్రస్థాయిలో ఫలితం ఎలా వచ్చినా.. పిఠాపురం నియోజకవర్గానికికీలక పదవి ఖాయమని తెలుతోంది.ఇప్పటికే వంగా గీతను గెలిపిస్తే మంత్రితో పాటు డిప్యూటీ సీఎం చేస్తానని జగన్ హామీ ఇచ్చారు.ఆమెకు పాలనపరంగా కూడా మంచి అనుభవం ఉంది.2009లో తొలిసారిగా ప్రజారాజ్యం పార్టీ నుంచి పోటీ చేసిన ఆమె ఎమ్మెల్యేగా గెలుపొందారు. అటు తర్వాత జిల్లా పరిషత్ చైర్మన్ గా కూడా పనిచేశారు. రాజ్యసభ సభ్యురాలిగా, గత ఎన్నికల్లో ఎంపీగా కూడా ఎన్నికయ్యారు. ఒకవేళ ఆమె గెలిచి.. ఏపీలో వైసిపి అధికారంలోకి వస్తే వంగా గీత తప్పకుండా మంత్రి అవుతారు. డిప్యూటీ సీఎం పదవి తగ్గించుకుంటారు. కీలక పోర్టు పోలియో తప్పదు.ఒకవేళ టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి పవన్ గెలుపొందితే.. ఆయనకు కీలకమైన మంత్రి పదవి ఖాయమని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కూటమిలో పవన్ పాత్ర కీలకం. చంద్రబాబు తప్పనిసరిగా ఆయనను క్యాబినెట్ లోకి తీసుకోవడం ఖాయంగా తెలుతోంది. అటు పిఠాపురంలో పవన్ గెలుపు పక్కా అన్న ప్రచారం జరుగుతోంది. వంగా గీత ఓడిపోయి వైసిపి అధికారంలోకి వచ్చిన ఆమెను మంత్రివర్గంలోకి తీసుకోవడం ఖాయం. అదే సమయంలో పవన్ ఓడిపోయి కూటమి అధికారంలోకి వచ్చినా.. ఆయనకు సైతం అదే స్థాయిలో ప్రాధాన్యత దక్కే అవకాశం ఉంది. అయితే ఇప్పటికే పవన్ 50 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలుపొందుతారని స్పష్టమైన సంకేతాలు ఉన్నాయి. అటు కూటమికి సైతం సానుకూల పవనాలు వీస్తున్నాయి. ఈ తరుణంలో పవన్ డిప్యూటీ సీఎం పదవి చేపడితే పిఠాపురం అభివృద్ధి చెందుతుందని నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినా.. ఇటు టిడిపి కూటమి అధికారంలోకి వచ్చినా పిఠాపురం నియోజకవర్గానికి మాత్రం కీలక పదవి దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# రైల్వేలో మరమ్మత్తులు...

## ఆలస్యంగా నడుస్తున్న ట్రైన్లు

విజయవాడ, మే 18 ఏపీలో రైళ్ల రాకపోకలు ఆలస్యంకావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. పలు రైళ్లు ఆలస్యంగా రాకపోకలు సాగించడంతో స్టేషన్లలో పడిగాపులు కాశారు. విజయవాడ,గుంటూరు డివిజన్ పరిధిలో ట్రాక్ మరమ్మతుల కారణంగానే రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. వందేభారత్ రైలు దాదాపు 5 గంటలు ఆలస్యంగా బయలుదేరడంతో ప్రయాణికులు మండిపడ్డారు..విశాఖ నుంచి సికింద్రాబాద్ వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆలస్యం కావడంతో ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు. ఉదయం 5.45 గంటలకు బయలుదేరాల్సిన వందేభారత్ (20833) రైలు ఏకంగా ఐదు గంటలు ఆలస్యమైంది. సాంకేతిక సమస్యలు కారణంగా ఆలస్యమవుతుందని తెలిపిన అధికారులు... గంట గంటకు పొడిగించుకుంటూ ఉదయం 10.45 గంటలకు పట్టాలెక్కించారు. తెల్లవారుజామునే స్టేషన్‌కు వచ్చిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దాదాపు 5 గంటలకుపైగానే స్టేషన్‌లో నిరీక్షించారు. ఆఫీసులకు వెళ్లాల్సిన వాళ్లు, ముఖ్యమైన పనులు ఉన్నవారంతా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం ఇచ్చి ఉంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకునేవాళ్లమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరాల్సిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు (20834).. రాత్రి 8 గంటలకు బయలుదేరింది. పూర్తి సమాచారం ఇవ్వకుండా రైల్వే అధికారులు కాలయాపన చేశారని ప్రయాణికులు మండిపడ్డారు. ఇతర రైళ్లలో వెళ్లినా ఇంతకన్నా ముందే వెళ్లిపోయి ఉండేవాళ్లమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.రైళ్ల రాకపోకల్లో జాప్యం కారణంగా రైల్వే అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. భువనేశ్వర్ నుంచి ముంబై( వెళ్లాల్సిన కోణార్క్ ఎక్స్‌ప్రెస్ (11020)ను కూడా భద్రతాపరమైన కారణాలు చూపి ఈ నెల 16 నుంచి 31 వరకు దాదర్ వరకు కుదించారు. అంతేకాదు జూన్ 1న ముంబై నుంచి బయల్దేరాల్సిన కోణార్క్ ఎక్స్‌ప్రెస్ (11019)కూడా దాదర్( నుంచే బయలుదేరుతుందని అధికారులు తెలిపారు. అంతేకాదు ఈ నెల 16వ తేదీ రాత్రి 11.20 గంటలకు విశాఖలో బయలుదేరాల్సిన విశాఖ-ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్.. 17వ తేదీ తెల్లవారుజామున 3 గంటలకు బయలుదేరనుంది. ఈ నెల 16వ తేదీ రాత్రి 11.40 గంటలకు బయల్దేరాల్సిన సంత్రాగచ్ఛి-తాంబరం వేసవి ప్రత్యేక రైలు.. 17వ తేదీ ఉదయం 4 గంటలకు సంత్రాగచ్ఛిలో బయల్దేరుతుందని తెలిపారు. విజయవాడ, గుంటూరు డివిజన్ పరిధిలో ట్రాక్ మరమ్మతులు కారణంగా ఇప్పటికే పలు రైళ్లను రద్దు చేయడం జరిగింది. గుంటూరు - విశాఖ, గుంటూరు - రాయగడ, రాజమహేంద్రవరం -విశాఖ, మచిలీపట్నం- విశాఖ, కాకినాడ పోర్టు-విశాఖ రైళ్లు రద్దయ్యాయి. కాకినాడ పోర్ట్ - విశాఖపట్నంకు వెళ్లే ప్యాసింజర్ రైలు, మచిలీపట్నం నుంచి విశాఖ వెళ్లే ఎక్స్‌ప్రెస్ కూడా రద్దయ్యాయి. గుంటూరు - విశాఖ సింహాద్రి ఎక్స్‌ప్రెస్, విశాఖ - గుంటూరు రైళ్లు బుధవారం నుంచి రద్దు చేశారు. మరికొన్నింటిని కుదించారు. అసలే వేసవికాలం కావడంతో రైళ్లలో విపరీతమైన రద్దీ ఉంటోంది. ఈసమయంలో భద్రతాపరమైన కారణాలు చూపి రైళ్లను రద్దు చేయడంపై ప్రయాణికులు మండిపడుతున్నారు.జూన్ 1 వరకు ఇబ్బందులు తప్పకపోవచ్చని రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. భద్రతాపరమైన కారణాల రీత్యా....ట్రాక్‌ల మరమ్మతులు చేస్తున్నారని, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి జరుగుతున్న పనుల కారణంగా తలెత్తిన తాత్కాలిక ఇబ్బందులను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.

# కార్యకర్తల్లో నైరాశ్యం

విజయవాడ, మే 18,సాధారణంగా పోలింగ్ అయ్యాక పార్టీ ముఖ్యులతో సమీక్షిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ సరళిని తెలుసుకునేందుకు ప్రయత్నిస్తారు. పార్టీ వర్గాల నుంచి వచ్చిన సమాచారం మేరకు ఒక నిర్ణయానికి వస్తారు. కానీ జగన్ అలా చేయలేదు. అధికారంలోకి వస్తున్నాం అంటూ ఐ ప్యాక్ టీంకు చెప్పడం విపక్షాలతో పాటు సొంత పార్టీ వారిని కూడా ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పోలింగ్ ముగియగానే పార్టీ నేతలతో సమీక్ష జరిపో.. ప్రెస్ మీట్ ఏర్పాటు చేసో అధికారంలోకి రాబోతున్నాం అని చెబితే బాగుండేది. కానీ ఇలా ఐప్యాక్ టీం దగ్గర చెప్పడం ఏమిటో అని ఆశ్చర్యపోతున్నారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐప్యాక్ సర్వస్వంగా మారింది. పార్టీ సీనియర్ల కంటే ఐప్యాక్ ప్రతినిధులకే విలువ ఎక్కువ. రాష్ట్రవ్యాప్తంగా ఎవరు ఏం మాట్లాడాలన్న దానిపై స్క్రిప్టు ఇచ్చేది ఐ ప్యాక్? చివరకు పెట్టుబడుల సదస్సులో కూడా పెట్టుబడిదారులుగా వచ్చింది ఐప్యాక్ వాళ్లే కదా? అని సోషల్ మీడియాలో మీమ్స్ మొదలయ్యాయి. పిఠాపురంలో కాపులు వారే.. జగన్ మామకు మేనకోడలు, మేనల్లుడు వారే.. సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా నటించింది వారే అంటూ పోస్టులు వైరల్ అవుతున్నాయి. దీనిపై నెటిజన్లు కూడా భిన్నంగా కామెంట్లు పెడుతున్నారు. వీరిని ఎక్కడో చూసినట్లు ఉంది కదూ అంటూ జగన్తో ఐప్యాక్ టీం తీసుకున్న సెల్ఫీ ని పెట్టి మరి పోస్టులు పెడుతున్నారు.జగన్ వైఖరిని సొంత పార్టీ శ్రేణులే తప్పు పడుతున్నాయి. తాము అధికారంలోకి రాబోతున్నాం అనే విషయం ముందుగా కేడర్ కి చెప్పాలి. తరువాత ప్రజలకు చెప్పాలి. కానీ అధికారంలోకి తీసుకువచ్చేందుకే కోట్ల రూపాయలు తీసుకునే ఐ ప్యాక్ కు చెప్పడం ఏమిటో అర్థం కావడం లేదని సొంత పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. అధికారంలోకి రావడానికి స్ట్రాటజీలు ఇచ్చింది ఐప్యాక్ వాళ్లే కదా? తిరిగి వారికి చెప్పడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అందుకే జగన్ మాటలు విపరీతంగా వైరల్ అవుతున్నాయి.సొంత పార్టీ క్యాడర్ను సైతం ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. జగన్ వారికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం, కౌగిలించుకొని సెల్ఫీలు దిగడం వంటి వాటిని వైసిపి శ్రేణులు తప్పుపడుతున్నాయి. కొందరు సొంత పార్టీ వారే సెటైర్లు వేస్తున్నారు. ఐ ప్యాక్ కు ఇచ్చిన ప్రాధాన్యత పార్టీ క్యాడర్ కు ఇచ్చి ఉంటే.. ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదని సొంత పార్టీ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధినేత తీరును తప్పుపడుతున్నారు.2018 లో ఈ తరహా పదోన్నతులు సంఖ్య కేవలం 8 శాతం మాత్రమే ఉండగా ప్రముఖ కాంపెన్సేషన్ కన్సల్టెన్సీ సంస్థ పర్ల్ మేయర్ ప్రస్తుతం దాదాపు 13 శాతం కంపెనీలు తమ ఉద్యోగులకు వేతన పెంపు లేని డ్రై ప్రమోషన్లు ఇవ్వడానికి సిద్ధమయ్యాయని తన నివేదికలో పేర్కొంది. మెర్సెర్ అనే మరో కన్సల్టెన్సీ సంస్థ 900 కంపెనీలపై జరిపిన సర్వేలో 2023తో పోలిస్తే 2024 లో ఎక్కువ శాతం కంపెనీలు ఉద్యోగులకు జీతం పెంచకుండా ప్రమోషన్ ఇచ్చేందుకు ఎక్కువ మొగ్గు చూపుతున్నట్టు తేలింది. ఏది ఏమైనా ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం జాబ్ మార్కెట్లో వస్తున్న ప్రతి నూతన ట్రెండ్ కూడా కంపెనీల ప్రయోజనాలను గరిష్టం చేసుకుంటూనే ఉద్యోగుల శ్రమ దోపిడీకి నూతన మార్గాలను అన్వేషిస్తున్నాయని చెప్పవచ్చు.


# ఉండి, పిఠాపురంపైనే బెట్టింగ్

కాకినాడ, మే 18 ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు సజావుగా జరిగిపోయాయి.. అభ్యర్థులు, వారి ఫాలోవర్స్ రిలాక్స్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. కానీ బెట్టింగ్ బంగార్రాజులు మాత్రం కాయ్ రాజా కాయ్ అంటూ పందేలు జోరు పెంచుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుండగా ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల్లో మాత్రం ఇది వేరే లెవల్ అన్నట్టు ఉంది పరిస్థితి. సంక్రాంతి పండుగ రోజుల్లో పందేల బరుల వద్దే జరిగే పందేలు.. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో మధ్యవర్తుల ద్వారా రూ.కోట్లలో 1.5 రేషియాలో పందేలు కాస్తున్నారు.గోదావరి జిల్లాల పందెం రాయుళ్లకు మరోసారి సంక్రాంతి పండగ వచ్చింది. అవును సంక్రాంతి టైంలో జరిగే కోడి పందేలు ఎంత ఫేమస్సో ఇప్పుడు అంతకంటే ఎన్నికల బెట్టింగ్‌లు ఫేమస్‌గా మారిపోతున్నాయి. సంక్రాంతి టైంలో ఎక్కడెక్కడి నుంచో జనాలు గోదావరి జిల్లాలకు వచ్చి కోడి పందేలు కాస్తుంటారు. ఇప్పుడైతే ఆన్‌లైన్‌లోనే అంతకు మించి హడావుడి కనిపిస్తోంది. ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు? ఎవరికి ఎంత మేజార్టీ వస్తుందనే ఆసక్తిని బెట్టింగ్ రాయళ్లు సొమ్ము చేసుకుంటున్నారు. ఎన్నికల ఫలితాలు రానున్న వేళ ప్రతీ అంశాన్నీ లెక్కకట్టి మరీ బెట్టింగ్‌ల జోరు పెంచారు పందెంరాయుళ్లు. అలా బెట్టింగ్ రాయుళ్లకు పిఠాపురం హాట్ సీటుగా మారింది. పిఠాపురంతోపాటు మిగతా సీట్లపై కూడా ఉండిలో ఆయన గెలుస్తాడా... గెలిస్తే ఎంత మెజార్టీ? పవర్‌లోకి ఏ పార్టీ వస్తుంది? ఎన్ని స్థానాల్లో విజయం సాధిస్తుంది? ప్రతిపక్షం పార్టీ ఎన్ని సీట్లు దక్కించుకుంటుంది.. ఇలా ఒక్కటేమిటి.. పందేలాకు కాదేదీ అనర్హం అన్న చందంగా బెట్టింగ్ బంగర్రాజులు ఎన్నికల ఫలితాల నేపథ్యంలో బెట్టింగ్‌లతో యమ బిజీగా గడుపుతున్నారు.భీమవరం కేంద్రంగా కోడిపందేలు జోరుగా జరుగుతాయని తెలిసిందే. ఇప్పుడు ఎలక్షన్ బెట్టింగ్‌లకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కేంద్రంగా నిలుస్తోంది. ఈ జిల్లాలో ముఖ్యంగా ఉండి నియోజకవర్గంపైనే ఎక్కువగా పందేలు జరుగుతున్నాయని సమాచారం. ఉండి నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా పోటీచేసిన రఘురామకృష్ణంరాజు గెలుస్తారని, ఆయనకు ఇంత మెజార్టీ వస్తుందని ఎక్కువగా పందేలు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఒక్క ఉండి నియోజకవర్గంమీదే తెలుగు రాష్ట్రాల్లో సుమారు 500 కోట్ల రూపాయల పందేలు జరుగుతున్నట్లు సమాచారం. ఇదే తరహాలో భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, నర్సాపురం నియోజకవర్గాలపైనా పందేలు జోరుగా సాగుతున్నాయిఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రధానంగా పిఠాపురంపైనే అందరి దృష్టి పెట్టిన పరిస్థితి కనిపిస్తోంది. పిఠాపురంలో విన్నింగ్ అభ్యర్థి మెజార్టీపైనే బెట్టింగ్‌లు జోరందుకున్నాయి. ఇక్కడ కూడా రూ.కోట్లలో పందేలు జరుగుతున్నట్లు సమాచారం. ఇక్కడ కూటమి నుంచి పవన్ కల్యాణ్, వైసీపీ నుంచి వంగా గీత పోటీలో ఉండగా పవన్ కల్యాణ్ 50 వేలు మెజార్టీ వస్తుందని, గీతకు కేవలం ఇన్ని ఓట్లే వస్తాయని ఇలా అనేక కోణాల్లో బెట్టింగ్‌ల జోరు సాగుతోంది. ముమ్మిడివరం నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు గెలుపుపైనా, మెజార్టీపైనా పందేలు జోరుగా సాగుతున్నాయి. కాకినాడ ఎంపీ స్థానం, తుని అసెంబ్లీ, అమలాపురం పార్లమెంటు, అసెంబ్లీ, రాజమండ్రి సిటీ, రూరల్, పి,గన్నవరం, కొత్తపేట, జగ్గంపేట, అనపర్తి, రాజానగరం ఇలా చాలా నియోజకవర్గాల్లో బెట్టింగ్‌లు జోరు ఊపందుకుంది.రాష్ట్రంలో ఇన్ని సీట్లతో ఆపార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, లేదు మళ్లీ ఈప్రభుత్వమే అధికారం చేపడుతుందని, పులివెందులలో జగన్‌కు ఈసారి ఇంత మెజార్టీ అని, కుప్పంలో చంద్రబాబుకు అంత మెజార్టీ అని, ఈసారి లోకేష్ ఓడిపోతాడని, కాదు గెలుస్తాడని, కడపలో వైఎస్ షర్మిలకు ఎన్ని ఓట్లు వస్తాయని, ఇలా పందేల పండుగ ఎన్నికల ఫలితాల సందర్భంగా ఊపందుకుంది.మా అభ్యర్థిపై ఇన్ని లక్షల రూపాయలు బెట్టింగ్ వేశాం... ఓస్ అంతేనా మా అభ్యర్థిపై ఇన్ని లక్షలకుపైగా పందేలా కాశాం. ఇలా ప్రతిష్ట ఇష్యూగా ప్రస్తుత బెట్టింగ్‌లు మారాయి. డబ్బులు పోయినా ఫర్వాలేదు.. కానీ అభ్యర్థుల అభిమానంతో పందేలు ఎక్కువగా నడుస్తున్నట్టు చెబుతున్నారు.

# రాజగురువు లేకుండా రాజ్యశ్యామల


విజయవాడ, మే 18 సీఎం జగన్ నివాసంలో రాజ్యశ్యామల యాగం నిర్వహించారు. ఏకంగా 41 రోజులపాటు ఈ యాగం నిర్వహించడం విశేషం. గత 40 రోజులుగా ఈ యాగం కొనసాగుతున్నా.. బయటకు పొక్కకపోవడం ఆసక్తికర పరిణామంగా మారింది. చివరి రోజు పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వాటికి సంబంధించి ఫోటోలు మీడియాకు విడుదల చేశారు. బుధవారం చివరి రోజు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఎం జగన్ ఒక్కరే పాల్గొనడం విశేషం. ఆయన పక్కన సతీమణి భారతి కనిపించకపోవడం కూడా చర్చనీయాంశంగా మారింది.రాజశ్యామల యాగం అంటే ముందుగా గుర్తుకొచ్చేది విశాఖ శారదా పీఠం. పీఠాధిపతి స్వామి స్వరూపానంద ఉభయ రాష్ట్రాల సీఎంల చేతుల మీదుగా రాజశ్యామల యాగాలు జరిపించారు. ముందుగా కెసిఆర్ రాజశ్యామల యాగం జరిపించుకున్నారు. మొదటిసారి అధికారంలోకి రాగలిగారు.

# గోవిందుడు అందరి వాడు- తోటి ఉద్యోగులు చేయూత



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 18-మహానంది దేవస్థానంలో అనేక సంవత్సరాలుగా ఏజెన్సీలో ఉద్యోగం చేస్తూ మొన్న చెట్టు పై నుంచి పడి అకాల మరణం చెందిన గోవింద్ కుటుంబానికి మహానంది దేవస్థానం సిబ్బంది అందరూ కలసి 53 వేలు అందజేశారు. శనివారం గాజులపల్లె వద్ద వారి స్వగ్రామంలో ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి,మరియు దేవస్థానం ఉద్యోగులు కలసి పరామర్శించారు. మహానంది దేవస్థానంలోని వేదపండితులు, అర్చకులు,పరిచారకులతోపాటు ఏఈఓ,లు సూపరింటెండెంట్లు, గుమాస్తాలు,అటెండర్లు,వాచ్మెన్,లు అందరు కలిసి యాభై మూడు వేల రూపాయలను తమ వంతు సహాయంగా గోవింద్ భార్యకు నగదు రూపంలో అందించారు.గోవింద్ డ్యూటీలో చేరిన నాటినుండి దేవస్థానంలో అన్ని పనులు చేస్తూ ప్రతి ఒక్కరికి తలలో నాలుకలా ఉంటూ మహానంది క్షేత్రంలో అతను లేనిదే కొన్ని పనులు జరగవు అనే స్థాయికి ఎదిగి దేవస్థానంలో ఒక ముఖ్య భూమిక పోషిస్తూ వచ్చి నేడు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని ఉద్యోగ సంఘం తరపున కొనియాడారు.

## రెండు రోజులు నీటి సరఫరా ఉండదు : కమిషనర్ నిరంజన్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 18- . నంద్యాల పట్టణంలో రెండు రోజుల పాటు నీటి సరఫరా ఉండదని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కమిషనర్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. టెక్కే ఎస్ బీ ఐ ఏటిఎమ్ జంక్షన్ దగ్గర అమృత్ పథకం క్రింద పైప్ లైన్ ఇంటర్ కనెక్షన్ పనులు జరగుతున్న నేపథ్యంలో 21-22తేదీల యందు ఎన్జిఓ కాలనీ, విశ్వనగర్, హౌసింగ్ బోర్డు కాలనీ, లలిత నగర్, నూనెపల్లి, కంసాల వీధి, మంచినీళ్ళ బావి, ఎస్బిఐ కాలనీ, నంద్యాల గార్డెన్స్, సరస్వతి నగర్, గోపాల్ నగర్, గిరినాథ్ సెంటర్, సాయి బాబా నగర్, దేవనగర్, వీసీ కాలనీ, హనీఫ్ నగర్, శ్యామ్ నగర్, గ్రీన్ సిటీ, రైల్వే స్టేషన్ . రోడ్డు, బొగ్గులైన్, గట్టాల నగర్, గాంధీ నగర్, ఇస్లామపెట, బలిజపేట, గొల్లపేట, బొమ్మలసత్రం, విజయనగర కాలనీ, అర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఏరియా, నూనెపల్లి, సాదిక్ నగర్, నివర్తి పురం, ఏకలవ్య నగర్, గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియా, విజయభాను కాటన్ మిల్ ఏరియా, శంకరయ్య వీధి, దర్గా సందు, కొలిమి పేట, భూమా నగర్, బెన్నీ కాంప్లెక్స్ ఏరియా, వినాయక నగర్ మొదలగు ఏరియాలకు నీటి అంతరాయం ఏర్పడునని తెలిపారు. కావున పట్టణ ప్రజలు 19-20 తేదీలలో మున్సిపాలిటీ సరపరా చేయు నీటిని నిల్వ ఉంచుకొని నంద్యాల మున్సిపాలిటీ అదికారులకు సహకరించవలసినదిగా కోరారు

## ప్రత్యక్ష దైవంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వైభవంగా 331వ ఆరాధనోత్సవం.



ఎమ్మిగనూరు టౌన్, మే 18,ఎమ్మిగనూరు పట్టణం లో స్థానిక శ్రీ బ్రహ్మయ్య స్వామి ఆశ్రమం నందు బ్రహ్మయ్య స్వామి సర్వమానవ సేవా ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ రామకృష్ణ స్వామి అధ్వర్యంలో స్వామి వారి భక్తులు పాల్గొని ప్రత్యక్ష దైవంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 331వ ఆరాధనోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.ముందుగా స్వామి వారికి తెల్లవారు జామున ఆకుల పూజ, పంచామృతాభిషేకం, మహా మంగళ హారతి తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అలాగే ఎమ్మిగనూరు పట్టణం లోని ఆదోని బైపాస్ రోడ్డు లో గల కాళికాదేవి ఆలయం కార్యాలయం నందు విశ్వబ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడు గువ్వలదొడ్డి శ్రీనివాసులు ఆచారి ఆధ్వర్యంలో సంఘసభ్యులు పాల్గొని స్వామి వారికి అర్చకులు చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఈవియంల స్ట్రాంగ్ రూమ్స్ వద్ద 24X7 గంటల నిరంతర నిఘా

**భద్రతా చర్యలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, మరియు ఎస్పీ**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 18-పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఆర్జీయం, శాంతిరామ్ ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసులు, సాయుధ బలగాలు 24బీ7 గంటల నిరంతరంగా నిఘా కెమెరాలతో పర్యవేక్షించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డిలు భద్రతా సిబ్బందిని ఆదేశించారు. శనివారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన ఈవీఎం బాక్స్ లను భద్రపరచిన ఆర్జీయం, శాంతిరాం ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద నిరంతరం అప్రమత్తంగా వుంటూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్ట భద్రతను కల్పించాలని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియ ముగిసేవరకు ఆర్జీయం, శాంతిరాం ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. జిల్లాలో ఎవరైనా హింసాత్మకమైన ఘటనలకు పాల్పడినా, విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరించినా, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎక్కడ కూడా 4 గురు అంతకు మించి గుంపులు, గుంపులుగా ఉండకూడదని, అనుమతులు లేకుండా ఎక్కడ సభలు, ప్రచారాలు నిర్వహించకూడదన్నారు. ఎవరైనా అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, నంద్యాల టౌన్ డిఎస్పీ రవీంద్రనాథ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి జెవి సంతోష్, ఏఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు, ఎస్బి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, పాణ్యం ఇన్స్పెక్టర్ నల్లప్ప,ఎస్ఐ అశోక్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసు నీరు కార్చేందుకే మంత్రి బుగ్గన ప్రయత్నం....

- నా కేసును తప్పుదారి పట్టించే ప్రమాదముంది
- ఇతర జిల్లా అధికారులతో విచారించండి
- డోన్ స్వతంత్ర అభ్యర్థి పిఎన్ బాబు



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-మే 18: డోన్ శాసనసభ నియోజకవర్గం బేతంచర్ల పట్టణంలోఈ నెల 13న తనపై జరిగిన హత్యాయత్నం కేసును నీరుగారిచేందుకు డోన్ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన పీఎంబాబు ఆరోపించారు ఆయన విలేకరులతో శనివారం మాట్లాడుతూ పోలింగ్ రోజు బేతంచెర్ల సమీపంలోని కోలుమానుపల్లె గ్రామంలోని పోలింగ్ బూతులో మంత్రి, వైసిపి అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వ్యవహరించిన తీరు తనకు అనుమానం కలిగించిందని ఆయన అన్నారు. ఆయన ఆ బూతు వద్దకు నాలుగు వాహనాల్లో తన అనుచరులతో వచ్చి దాదాపు ఓటు వేసే పోలింగ్ కంపార్ట్మెంట్ వద్దకు వెళ్లి రావడం తాను చూశానని ఆయన ఆరోపించారు. దాంతో ఆ తర్వాత పోలింగ్ బూతులో ఏం చేస్తారో అన్న అనుమానంతో ఆయనను అనుసరించానని తెలిపారు. ఆయన వాహనం బేతంచర్ల పట్టణం లోకి వచ్చి ఒక చోట ఆగింది అన్నారు. అక్కడికి 25 మీటర్ల దూరంలో తన వాహనం కూడా ఆపి గమనిస్తూ ఉండగా బుగ్గన అనుచరులు వచ్చి తన వివరాలు అడుగుతున్న సమయంలోనే మంత్రి బుగ్గన కూడా అక్కడికి వచ్చి తన కులం పేరుతో దూషిస్తూ నీవు కూడా నా పై పోటీ చేసేంత వాడవా అంటూ దుర్భాషలాడారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతున్న సమయంలోనే అనుచరులు తనపై దాడి చేసి తన వాహనాన్ని ధ్వంసం చేశారని పేర్కొన్నారు భయభ్రాంతులకు గురైన తాను బేతంచర్లలో తనకు తెలిసిన వారికి, పోలీసులకు సమాచారం ఇచ్చి తక్షణం రావాలని వారిని కోరానని తెలిపారు. బేతంచర్లో కొందరు మిత్రులు అక్కడికి చేరుకొని తనను కాపాడారని ఆయన అన్నారు. ఆ వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి తాను జరిగిన విషయాన్ని వివరించి కేసు నమోదు చేయమని కోరిన అక్కడ ఎవరు స్పందించలేదని పేర్కొన్నారు. అదే రోజు రాత్రి తాను ఒక మహిళను వేధించినట్లు ఒక తప్పుడు ఫిర్యాదును సృష్టించి తనపై కేసును చేశారని ఆయన అన్నారు. ఆ కేసులో తనను అరెస్టు చేయాలంటే తాను పెట్టిన ఎస్సీ,ఎస్టీ కేసులో వాస్తవాలు లేవని నిర్ధారిస్తూ కేసులు మూసివేయాల్సి ఉంటుందని తెలిపారు. దీని కోసం డోన్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి అత్యవసర విచారణ చేపట్టి తన కేసులో సాక్షులను బెదిరించి కేసును మూసివేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపించారు. దీనిపై తాను రాష్ట్ర డిజిపి, ఎన్నికల కమిషన్ కు నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరుతూ లేఖ రాశానని వెల్లడించారు. ఇతర జిల్లా అధికారులకు విచారణ బాధ్యతలు అప్పగించాలని విజ్ఞప్తి చేశానని అలాగే బేతంచెర్ల పోలీస్ స్టేషన్లో ఉన్న సిసి కెమెరా రికార్డులను సదరు అధికారులు స్వాధీనం చేసుకోవాలని కోరానని తెలిపారు. ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి ఆదేశాలు రాకుండా డోన్ డిఎస్పీ హడావుడి ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. తన కేసు విషయంలో అన్యాయం జరిగి తే ఏ స్థాయిలోనైనా పోరాటం చేస్తానని హెచ్చరించారు. నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించి నిజా నిజాలు తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు.

# జీలుగు విత్తనాలు కోసం దరఖాస్తు చేసుకోండి


**మండల వ్యవసాయ అధికారి ఏవో సుధాకర్.**



శిరివెళ్ళ:-తెలుగు వార్త న్యూస్. ఖరీఫ్ సాగుకు సన్నద్ధమైన రైతులంతా జిలుగు విత్తనాలు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ శనివారం తెలిపారు.మండలానికి 2024 సంవత్సరానికి 650 క్వింటాల జిలుగులు మంజూరు అయ్యాయని జీలుగు ధర ఒక కేజీ 88రూ. సబ్సిడీ ఒక కేజీ 44 రూ. 10 కిలోల జీలుగా బు విత్తనాలు రూ.రూ 400 తెలియజేశారు.ఖరీఫ్ సాగు ముందస్తు ప్రణాళిక పై రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. వరి నాట్లు వేసే ముందు పచ్చి రొట్టె ఎరువులు వేసుకుంటే నేల సారవంతంత అవ్వడంతో పాటు పంట బాగా పండుతుందన్నారు. గ్రామంలోని రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి పచ్చి రొట్ట ఎరువు విత్తనాలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ఘనంగా వాసవి అమ్మవారి జయంతి

**అమ్మవారికి 108 వెండి పుష్పాలు సమర్పణ...**





రుద్రవరం.మే 18 :మండల కేంద్రమైన రుద్రవరంలోని అమ్మవారిశాలలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను శనివారం ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. శ్రీ వాసవి మాత జయంతి సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి అభిషేకం నిర్వహించి భక్తులకు ప్రత్యేక అర్చన కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. దాతల సహకారంతో అమ్మవారికి మూడు కేజీల వెండితో 108 వెండి పుష్పాలు చేయించి అమ్మవారికి సమర్పించినట్లు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు. అన్నదానం కార్యక్రమానికి దాతలు సహకరించి విరాళాలు అందజేశారని తెలిపారు. సాయంత్రం పురవీధులలో అమ్మవారికి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించగా ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి జయంతి వేడుకలతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలోని ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# ఊపిరిపీల్చుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ..

**ఆ వివాదానికి తెర..**




విశాఖ స్టీల్ ప్లాంట్, గంగవరం పోర్ట్ మధ్య వివాదం కొలిక్కి వచ్చింది. పోర్ట్ కార్మికుల డిమాండ్లకు యాజమాన్యం అంగీకరించింది. దాంతో.. నెల రోజుల సమ్మెకు స్వస్తి చెప్పి విధుల్లో చేరారు గంగవరం పోర్టు కార్మికులు.విశాఖ స్టీల్ ప్లాంట్, గంగవరం పోర్ట్ మధ్య వివాదం సమసిపోయింది. గంగవరం పోర్టు కార్మికుల డిమాండ్లపై యాజమాన్యం నుంచి స్పష్టమైన హామీ లభించింది. పోర్ట్ కార్మికులకు 27లక్షల చొప్పున రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపునకు ఒప్పుకుంది. అటు.. బకాయిలను వాయిదాల పద్దతిలో చెల్లించేందుకు స్టీల్ ప్లాంట్ పెట్టిన ప్రతిపాదనలకు పోర్ట్ యాజమాన్యం కూడా అంగీకరించింది. నెల రోజుల గంగవరం పోర్ట్ కార్మికుల ఉద్యమం కొలిక్కి రావడంతో ఎట్టకేలకు విధుల్లోకి చేరారు. దాంతో.. పోర్ట్ నుంచి ముడి సరుకు తరలింపు ప్రక్రియ ప్రారంభమైంది. పోర్ట్ నుండి బొగ్గుతో పాటు సున్నపు రాయి వంటి ముడి సరుకు స్టీల్ ప్లాంట్కు చేరడంతో ఉత్పత్తి స్టార్ట్ అయింది.గంగవరం పోర్టులో ఏప్రిల్ 12న నిర్వాసిత కార్మికులు సమ్మె చేపట్టడంతో విశాఖ స్టీల్ ప్లాంటుకు పోర్టు నుంచి వెళ్లాల్సిన బొగ్గు, లైమ్‌స్టోన్ సరఫరా నిలిచిపోయింది. తాజా చర్చల నేపథ్యంలో పోర్టు కార్మికులు సమ్మె విరమించడంతో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఊపిరి పీల్చుకుంది. గంగవరం పోర్టు మీద ఆధారపడిన స్టీల్ ప్లాంట్ ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. చాలా వరకు ఉత్పత్తి నిలిపివేసింది. ఇప్పుడు అత్యవసర పరిస్థితి ఏర్పడింది. కోకింగ్ కోల్ బ్యాటరీస్‌ను నార్మల్ టెంపరేచర్‌తో మెంటైన్ చేస్తున్నారు. మరికొన్ని రోజులు ఇలాగే ఉంటే పరిశ్రమ మూతపడి పూర్తిగా దెబ్బతినే ప్రమాదముంది. ఇలాంటి పరిస్థితిల్లో గంగవరం కార్మికులు సమ్మె విరమించడంతో ఒకవైపు వారికి లాభమైతే.. మరోవైపు స్టీల్ ప్లాంట్‌కు కూడా ప్రయోజనం చేకూరనుంది. ఉత్పత్తికి కావాల్సిన సుమారు 60 వేల టన్నుల కోకింగ్ కోల్ ప్రస్తుతం గంగవరం పోర్టులో ఉండగా.. దాన్ని స్టీల్ ప్లాంట్‌కు తరలించనున్నారు. అటు.. మొదట్లో పెట్టిన డిమాండ్లను తగ్గించుకుని ప్రధానంగా స్టీల్ ప్లాంట్ కోసం విధులకు హాజరవుతున్నామని తెలిపారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**